# పోటీలో నాకథ

లోగడ ఆంధ్రపత్రిక (వారపత్రిక)లో దసరా సంచికకు పిల్లలకు కథల పోటీ పెడుతున్నామని ప్రకటించబడింది. ఆ ప్రకటన చూశాను. అందులోని నిబంధనలన్నీ ఒక్క అక్షరమైనా వదలకుండా చదివాను. అన్నీ నాకు అన్వయించాయి. ఒక్కటి మాత్రం (అంటే ఒక్క నిబంధనే). సరిపడలేదు. అదే చాలా ముఖ్యమైనది. దానిమీదే ఆధారపడి ఉంది నాకథ అంతా. అది చెబితే మీరు నవ్వేస్తారేమో!—అయినా చెప్పేస్తా. వినండి! ఉఁ! వింటున్నారా చెప్పనా! ఏమిటంటే "కథలు వారి సొంత రచనలై ఉండాలి" అనే వాక్యం చూచేటప్పటికి కడుపులో తిప్పినంత పని జరిగింది. ఎంచేత అంటే - నేను సొంతంగా కథలు వ్రాయటం గాని, బొమ్మలు గీయటంగాని చెయ్యలేను. పోనీ పద్యాలు రాయగలనా అంటే "ఉట్టికి ఎగరలేనిది, స్వర్గానికి ఎగరబోయిందిట" అన్నట్లుగా గద్యరచనలో పూజ్యమైన నేను, పద్యరచనలో అసలు అడుగు పెట్టలేను. ఇక కర్తవ్యమేమిటీ అంటే, కథావస్తువులు ఎవరిదగ్గర నుంచైనా సేకరించటం మొదలెట్టాలి. ఎట్లా చెప్పండి! నాకు తెలుసున్న అమ్మమ్మ కథల్ని తెలివి ఉపయోగించి కాగితం నలుపు చెయ్యలేను. అంత యింగితజ్ఞానమే ఉంటే, థర్డ్ ఫారమ్ మొదటి సంవత్సరమే ప్యాసు అవుదును.

అసలు క్రిందటి పోటీకే నాకథని పంపదల్చుకున్నాను. కాని కొన్ని అనివార్య కారణాల చేత అందులో పాల్గొలేక పోయాను. జరిగిన సంగతి అంతా చెప్తాను. అప్పుడు కూడా యిల్లాగే ప్రకటన చూశాను. కాని ఒక్క కథాకూడ నాబుఱ్ఱకి తోచలేదు. చివరికి అమ్మమ్మచేత చెప్పించుకొని, ఆ కథ అమ్మమ్మ నోటివెంట ఎల్లా వచ్చిందో అల్లాగ తూచతప్పకుండా కాగితం మీద రాస్తే, ఆవాక్యాల్లో కర్త, కర్మ, క్రియలు గల్లంతు. మా బావ పెద్దరచయితల్లో లెక్క కదా, వాడిచేత దిద్దించుకొని, పంపుదామని వాడి దగ్గరికి వెళ్లాను. వెడితే!—వాడు నిప్పు తొక్కిన కోతిలాగ కస్సుమంటూ, మీదికి లేచాడు.

"థర్డ్ ఫారమ్ రెండేండ్లు ఫేలు అయ్యావ్! నీ మొఖానికి తోడు పోటీకూడానా?" అని గదిమాడు. నాకు ఒళ్ళు ఆవకాయ ఊటలో ముంచినట్లయింది. కాని నా అవసరము కదూ. నోరు మూసుకొని ఊరుకొన్నాను. తనే కాబోలు! పెద...కథలు వ్రాసి అన్ని పత్రికలకీ పంపించటం! మొన్న నాన్న మా బావతో చెప్తుంటే విన్నాను. వాడు పోస్టాఫీసులో కవర్లు, స్టాంపులూ కొనటానికే నెలకి 8-0-0 అవుతున్నాయిట! తనకే కదా నాన్న తిట్టకుండా ప్రతినెలా ఎనిమిది రూపాయలు యిస్తున్నారని వెధవ గొప్ప! ఆఖరికి దొంగచాటుగా మా రాజా బావ కాల్చే కత్తిరమార్కు సిగరెట్లు తెచ్చియిచ్చి, వాడిచేత నాకథ దిద్దించుకొన్నాను. "ఆ! ఈకథ నెగ్గుతుందా ఏమిటి!" అని విసుక్కుంటూనే దిద్దిపెట్టాడు. అందులో ఎట్టపికాకలు చేసినపనే ఎక్కువ. మొదట నేను వ్రాసిన వాక్యాలు ఏవీ? చచ్చీ చెడి తెల్లకాగితం మీద ఎక్కించాను.

మా నాన్నగారి దగ్గరికి వెళ్ళి "నాన్నా..." అని నసిగాను. ఏ కళలో వున్నారో "ఏం అమ్మా" అన్నారు. "నాకో బేడ యివ్వవూ?...కవరు కొని ఆంధ్రపత్రిక పోటీకి కథ పంపిస్తాను" అన్నాను. ఒక బేడ కాసు నాముఖాన పడేశారు. తిరా ఆరచన కవర్లో పెట్టి పోస్టుచేసి యింటికి తిరిగివచ్చి నిశ్చింతగా పాతపత్రిక తిరిగేస్తుంటే గుండె ఆగిపోయినంత పనయింది. ఎంచేత అంటే—పోటీలు అందవలసిన తేదీ దాటిపోయి పదిరోజులయింది. ఆవడలా ముఖం పెట్టేశాను, ఆపత్రిక చూస్తూ. "కుక్క దొరికితే కఱ్ఱదొరకదు. కఱ్ఱ దొరికితే కుక్క దొరకదు. రెండూ దొరికితే అది రాజు కుక్కట" అల్లా అయింది అప్పుడు......

అంచేత ఈ సారైనా తొంద


ఠగా కథ పంపిద్దా మనుకొన్నాను. పెందరాళే ఏదో కథను ఎంచి, రాసిపంపటం మంచిది. మళ్ళీ ఏకథ రాయనా అని ధర్మసందేహం. అసలు కథ రాయటం నాకు చేతనయితేగా. ఈ ఆలోచన్లతో ఒక రోజు గడిచిపోయింది. మర్నాడు పొద్దున కాఫీ త్రాగుతూ ఉండగా బలే ఆలోచన తట్టింది.

ఆ ఆలోచన ఆచరణలో పెట్టడానికి మధ్యాహ్నం తగిన సమయం అనుకొన్నాను. మధ్యాహ్నం భోజనాలు తర్వాత అందరూ నడుం వాల్చారు. మా బావకూడా తనగదిలో గుర్రుపెట్టి నిద్దరపోతున్నాడు. అటు, యిటు చూసి గదిలో ప్రవేశించాను. బావ డ్రాయరు తెరిచాను. కాడు రాసే కథలన్నీ దాచేకవరు పైకి లాగాను. అందులోంచి కాగితాలు బయటికి లాగపోయాను. ఇంతలో మా బావ "యిస్సు" మంటూ కదలి అదృష్టవశాత్తూ అటు తిరిగి పడుకొన్నాడు. ఇక భయం లేదనుకొని, నాకు నచ్చిన కథ ఒకటి తీద్దామనుకొన్నాను. అనుకోడం ఏమిటీ? తీసేశాను. పూర్తిగా చదవడానికి టైము ఎక్కడ ఏడ్చింది. అంచేత హెడ్డింగ్ బాగున్న కథ తీయడానికి నిశ్చయించుకొన్నాను. 'అభాగ్యజీవి' అనేకథ బాగా ఉన్నట్టు తోచింది. విషాదాంత కథలకి ఎక్కువ ప్రాముఖ్యత అని, అది బాగుంటుందని దాన్నే ఏరి, మిగిలిన కథలు ఆ కవరులో పెట్టేశాను. డ్రాయరు మూసివేసి మా నాన్న గదిలోకి వెళ్లా. ఆయన పెన్ను తీసి, మాజానకి పుస్తకాల్లో తెల్లకాగితాలు చింపి, డ్రాయరు దగ్గరకు వచ్చి, ఆ కథని కాపీచెయ్యటం మొదలెట్టాను. మొదట రెండు పేరాలు బాగానే నడిచాయి. దాని తర్వాత కథలో ప్రేమ వ్యవహారాలు ఎక్కువైపోయాయి. ఏవేవో



## పోటీలో నా కథ

కలువపూలుట, చకోరపక్షులుట... వెన్నెల విసినకర్రలు... ఏమేమో వ్రాశాడు మా బావ. నాకు ప్రేమ కథలంటే ఒళ్లుమంట! ఇంతసేపూ కష్టపడితే ఈ పెద్దకథా...నా చేతికి వస్తే అని, డ్రాయరు తెరచి, అది పడేసి యింకొక కథ తీశాను. దాని పేరు "పరీక్ష చదువులు". ఇందులో ప్రేమ ఉండదు. "హాస్యకథానిక" అని పైన రాసి ఉంది కనక, అంచేత యిదే బాగుంటుంది అనుకొన్నా. వెనక రాసిన కాగితాలు చింపి, మంచి కాగితాలు తీసికొని రాయబోయాను. దానియిల్లు బంగారం



బడికి

చిత్రకారిణి :— మట్టిగుంట కస్తూరిబాయిగాంధి (8); రాజమండ్రి.

కాను! పెన్నులో యింకు అయిపోయింది. డ్రాయరు అంతా వెతికి అన్నయ్యపెన్ను దొరికితే అది తీశాను. దాంతో మొదలెట్టాను. సరే! అందులో "కా" ఉంటే "కా", "క్రి" ఉంటే "క్రి" ఎక్కించేశాను. సరిగ్గా సగంలోకి వచ్చేటప్పటికి కథ అక్కడనుంచి లేదు. అరె! కథ పూర్తవలేదే! వాడు పూర్తిగా వ్రాయలేదన్నమాట; సగం వ్రాసి మానేశాడు నేను ఆ కథ పూర్తిగా ఉందనుకొని దాన్నే ఏరి, కాపీ చెయ్యటానికి లంకించుకొన్నాను. తీరా చేసేటప్పటికి యిల్లా అయింది. "అంతపనీ చేందుగరా బాబూ! రెండుసార్లుకూడా యిలా అయిందేమిటా" అని అనుకొంటుంటే "ఏమిటే చేస్తున్నావ్! వాడి పెన్నుకూడా తీసి తగలేస్తున్నావా? వీపు బద్దలయిపోతుంది" అంటూ బావ (ఎప్పుడు లేచాడో) వీపుమీద చరిచాడు

"దెబ్బ దేవేంద్రలోకం చూపించింది... ఆ పెన్ను కాగితాలు అక్కడ పడేసి అమ్మ కాఫీ కాస్తుంటే ఆవిడ దగ్గరకు వెళ్లి గోల్లుమన్నాను. ఆవిడ ఓదారుస్తోంది. నాన్న అన్నాడు" అమ్మా ఏకార్యమైనా చెయ్యొచ్చుగాని సాహిత్య చౌర్యం చెయ్యకూడదు. అయినా కాని శ్రీనూ! ఆదేమిటి! అల్లా కొట్టావు నెమ్మదిగా చెప్పకూడదా" అని. మా బావ ఒక చిరునవ్వు మాత్రం విసిరాడు. మా అమ్మ ఆ రోజు నాకాఫీకోటా పెంచింది

ఆ రాత్రి నా కథకే మొదటి బహుమతి వచ్చినట్లు కల వచ్చింది. ఆనందంతో లేస్తే నేను అమ్మ పక్కన పడుకునివున్నాను గడియారం "ఢంగ్ ఢంగ్" మని 6 కొట్టింది ★

సకల దంత వ్యాధులకు

కోతిమార్కు నల్లపండ్లపొడి




ప్రతిచోట దొరకును.

నోగి అండ్ కో

87 తైనాబజార్ రోడ్, మద్రాసు-1

బెజవాడ స్టాకిస్టులు: గ్రేట్ ప్రకాశం టెంగు కార్పొరేషన్, పోస్టుబాక్సు నెం. 5 గాంధీనగరం.

నారసింహ లేహ్యము




బంగారు చేర్చబడినది. క్షయ, దగ్గు, నిక్కాకర, నిస్సత్తువ, శుక్ల నష్టమును హరించి బలమును, కాంతిని, వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము—

20 తు॥ డబ్బి రు. 8-4-0 పోస్టేజి 15 అ.

టి. సి. ఎ. శ్రీకంఠం సెని. "ఆయుర్వేదసమాజం" పెరిదేపి- నెల్లూరు జిల్లా.